బలగం
BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ మంగళవారం 11 నవంబర్ 2025 www.balagamtv.com పేజీలు 4


## హజ్ యాత్రకు 1.75 లక్షల మంది

### భారత్, సౌదీ అరేబియాల మధ్య ఒప్పందం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

భారత్, సౌదీ అరేబియాల మధ్య జిద్దాలో 2026 కోసం ద్వైపాక్షిక హజ్ ఒప్పందం జరిగింది. ఈ హజ్ కోటా కింద భారత్ నుంచి 175,025 మంది యా త్రికుల సంఖ్యను నిర్ధారించారు. సౌదీఅరేబియాకు అధికా రిక పర్యటనలో ఉన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సౌదీ హజ్ , ఉమ్రా మంత్రి తౌఫిక్ బిన్ ఫౌజాన్ అల్ రబియా తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. భారతీయ యాత్రికుల సంక్షేమం, సౌకర్యాన్ని నిర్ధారించడానికి మిష న్, కాన్సులేట్ బృందాలు సౌదీ అధికారులతో సన్ని హిత సమన్వయంతో చేసిన ప్రయత్నా లను ఆయన ప్రశంసిం చారు. రిజిజుతో పాటు అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్ , మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ (హజ్) రామ్ సింగ్‌లతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది.

# అందెశ్రీ కన్నుమూత



- తీవ్ర అస్వస్థతో ఇంట్లో అచేతనంగా..
- ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యుల నిర్ధారణ
- పలువురు నివాళులు
- నేడు ఘట్కేసర్‌లో అంత్యక్రియలు

బలగం టీవీ, హైదరాబాద్

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) ఇకలేరు. సోమవారం ఆయన హఠాన్మరణం చెందారు. హైదరాబాద్ లాలాగూడలోని వినోభనగర్‌లోని ఇంట్లో సోమవారం ఆయనను భార్య మల్లమ్మ నిద్ర లేపగ అప్పట్టికే అచేతనంగా ఉన్నారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయనను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. దాంతో లాలాగూడలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందెశ్రీ మృతదేహాన్ని ఉదయం 9: 30 గంటల ప్రాంతంలో ఇంటికి తీసుకువచ్చి 20 నిమిషాల పాటు ఉంచారు. ఇరుకైన ఇల్లు, వీధి కూడా అత్యంత ఇరుకుగా ఉండటంతో ఆయన మృతదేహాన్ని లాలాపేట్‌లోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంకు తరలించారు. సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పై మృతదేహాన్ని ఉంచారు. ఇటు జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శోభన్ శ్రీలత రెడ్డితో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. దాంతో తార్నాక నుంచి లాలాపేట్ రహదారి రద్దీగా మారింది. పలువురు రాజకీయ నాయకులు, కళాకారులు, సాహితీ వేత్తలు, అభిమానులు, స్థానికులు, బంధుమిత్రులు అందేశ్రీకి నివాళ్లఇర్పించారు. అయిన సతీమణిని ఓదార్చడం ఎవరి

మిగితా 4వ పేజీలో

**'అందెశ్రీ మరణం సాంస్కృతిక, మేధో ప్రపంచానికి తీరని లోటు. : ప్రధాని మోడీ**


'అందెశ్రీ మరణం సాంస్కృతిక, మేధో ప్రపంచానికి తీరని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిభింబిస్తాయి. ఆయన ప్రజా పోరాటాలకు, ఆకాంక్షలకు గొంతుకగా నిలిచారు. ఆయన హృదయాలను కదిలించే, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు రూపం ఇచ్చే శక్తి ఆయన పదాలకు ఉంది. సామాజిక స్పృహను సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన ఆయన విధానం అద్వితీయం...'

**ప్రజల హృదయాల్లో నిలిచిన కవి : సీఎం రేవంత్‌రెడ్డి**

'రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ... గీతకర్తగా అందెశ్రీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. ఆయన మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే...గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు సముచిత స్థానం కల్పించాం. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది...'







# ఢిల్లీలో భారీ పేలుడు

- 13 మంది మృతి..17 మందికి గాయాలు
- ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ చేసిన కారులో పేలుడు
- పలు వాహనాలకు అంటుకున్న మంటలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఢిల్లీ సహా మెట్రోనగరాల్లో హై అలర్ట్

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలో పేలుళ్ల తీవ్ర కలకలం రేపింది. ఎర్రకోట సమీపంలో నిలిపి ఉంచిన ఓ స్విఫ్ట్ కార్లలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు. గాయపడిన 17 మందిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యవర్గాలు తెలిపాయి. పేలుడు ధాటికి పలువురి శరీరాలు ఛిద్రమయ్యాయి. దీంతో ఆ ప్రాంతంలో భీతావహ దృశ్యాలు అక్కడివారిని కలిచివేశాయి. మరోపక్క మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ సహా మెట్రో న గరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. ఎర్రకోట చాందినీ చౌక్‌దారులను మూసివేసినట్టు సీపీ వెల్లడించారు.

గేట్ నంబర్ వన్ మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ ఘటనలో అనేక వాహనాలకు మంటలు అంటుకుని దగ్ధమయ్యాయి. భారీశబ్దాలతో అక్కడివారు వణికిపోయారు. పేలుడు శబ్దం కొన్ని కిలోమీటర్ల దూరంలోని ఐటీవో వరకు వినబడింది. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులతో పాటు అగ్నిమాపక దళాలు అక్కడకు చేరుకున్నాయి. 25కు పైగా అగ్నిమాపక వాహనాలు మంటలను ఆర్పేశాయి. ఈ ఘటనతో ప్రధాని మోదీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు అమిత్ షా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. ఐబీ డైరెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నారు.

ఢిల్లీ మెట్రోస్టేషన్ గేట్ నెంబర్–1 వద్ద వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. సాయంత్రం 6.52 గంటల సమయంలో అక్కడి రెండు కార్లలో అమర్చిన పేలుడు పదార్థాలు భారీ శబ్దాలతో పేలాయి. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉలిక్కిపడింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే మంటలు ఎగిసిపడ్డాయి. ఆ పక్కనే ఉన్న అనేక వాహనాలు మంటలధాటికి తునాతున కలయ్యాయి. పేలుళ్లతో ఘటనాస్థలిలో ఉన్న ప్రజలు తమ ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులతో పాటు అగ్నిమాపక దళాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. ఏడు ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. దీంతో ఆఘమేఘాలపై మరిన్ని అగ్నిమాపక వాహనాలను తెప్పించారు. పేలుళ్లపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. ఘటనాస్థలికి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి దర్యాప్తును ముమ్మరం చేశాయి.

**హైదరాబాద్‌లో హైఅలర్ట్**

ఢిల్లీ పేలుళ్ల ఘటనతో హైదరాబాద్‌తో సహా పలు నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. దీంతో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమై పాతబస్తీలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని అన్ని మతపరమైన ప్రదేశాలు, సరిహద్దు ప్రాంతాల్లోనూ భద్రత పెంచాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఆ రాష్ట్ర డీజీపీ తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో గస్తీ, తనిఖీలు పెంచాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

తాజాగా ఢిల్లీ సమీపంలోని ఫరీదాబాద్‌లో దాదాపు మూడు వేల కిలోల పేలుడు తయారీ పదార్థాలను జమ్మూకాశ్మీర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరుపుతున్న ముగ్గురు వైద్యులను అరెస్టు చేశారు. అటు గుజరాత్‌లో ముగ్గురు ఐఎస్ సానుభూతిపరులు అరెస్టైన వేళ ఈ పేలుళ్లు జరగటంతో అనుమానాలు బలపడుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# నేడే జూబ్లీహిల్స్ పోలింగ్

- ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, డ్రోన్లతో నిఘా
- ఈవీఎంలతో పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న సిబ్బంది
- భద్రత కట్టుదిట్టం



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ నేడు జరగనుంది. అందుకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. గత 25 రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం ఆదివారం సాయంత్రంతో ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఈవీఎంలను తీసుకుని ఎన్నికల సిబ్బంది సోమవారం సాయంత్రం పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వీ. కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఉప ఎన్నికలో నువ్వానేనా అనే తీరులో పోటి నెలకొని ఉండడంతో జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖ మరింత అప్రమత్తమైంది. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలతో నిఘానుంచారు. డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేయనున్నారు.. పోలింగ్ ఏజెంట్‌కు, సిబ్బందికి ప్రత్యేక పాస్‌ను కేటాయించారు. పోలింగ్ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని వైన్స్, పబ్బులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వం, ప్రయివేటు స్కూళ్లకు, కాలేజీలకు, కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

పోలింగ్ సందర్భంగా ఎలాంటి అంవాఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు 2060 మంది ఎన్నికల సిబ్బందితోపాటు 2000మంది పోలీస్ సిబ్బందితో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే 144ఆంక్షలను విధించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో 139 సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. నేడు పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు.

మిగితా 4వ పేజీలో

# రాష్ట్రంలో ముగ్గురు రైతుల ఆత్మహత్య



బలగం టీవీ, హైదరాబాద్

రాష్ట్రంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, పంట నష్టం కారణంగా ఏర్పడిన అప్పుల భారంతో వేర్వేరు జిల్లాల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్యకు పాల్పడటం విషాదం నింపింది. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతోనే వీరు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు%ౌమహబూబాబాద్ జిల్లా గుగులోతు భోజ్య (30), యువ రైతు, వేంనూరు శివారు చిన్నకిష్టాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని అడ్డాస్‌కుంట తండా. రెండున్నర ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయగా, పంట దిగుబడి రాక అప్పుల పాలయ్యారు. అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకున్నారు.

మంచిర్యాల జిల్లా గుండ శ్రీదేవి (35), మహిళా కౌలు రైతు, కాసిపేట మండలం కొత్తవారిపేట. నాలుగు ఎకరాల్లో వరి, ఎనిమిది ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రెండు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో సుమారు రూ. 15 లక్షల అప్పులు చెల్లించే మార్గం కనిపించక ఆత్మహత్యకు పాల్పడ్డారు.

కరీంనగర్ జిల్లా సోమల్ల హరీష్ (28), యువ రైతు, జమ్మికుంట మండలం నాగంపేట. రెండెకరాల సొంత భూమిలో వరి, ఎకరం కౌలుకు తీసుకొని పత్తి సాగు చేయగా, అధిక వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. మనస్తాపానికి గురై పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.

## రాష్ట్రంలో హైఅలర్ట్

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్న భారీ పేలుడు సంఘటనతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఘటన గురించి తెలియగానే ఇంటెలిజెన్స్‌తో పాటు శాంతి భద్రతల విభాగానికి చెందిన ఉన్నతాధికారులతో డీజీపీ శివధర్‌రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. అంతేగాక దేవాలయాలు, ప్రార్థనామందిరాలతో పాటు సున్నితమైన ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలను ఆదేశించారు. అనుమానిత ప్రాంతాల్లో సోదాలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా గుజరాత్ పోలీసులు పట్టుకున్న జైషే–మహమ్మద్ ఉగ్రవాద సంస్థ సభ్యులలో ఒకరు హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ కూడా ఉండటంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు ఆ దిశగా తమ వైపు నుంచి దర్యాప్తును ముమ్మరం చేశారు. హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధులలోని అనుమానిత ప్రాంతాల్లో దాడులు జరపడం, పలు చౌరస్తాలలో వాహనాల ఆకస్మిక సోదాలు చేయడం వంటి చర్యలను పోలీస్ అధికారులు ముమ్మరం చేశారు.

# చెరువులో పడి గురుకుల ఇంటర్ విద్యార్థి మృతి

- వనపర్తి జిల్లా కొత్తకోటలో ఘటన



(ఫైల్)

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. ఈ ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో సోమవారం జరిగింది. కొత్తకోట ఎస్ఐ బి.ఆనంద్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేవీపీఎస్ మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు ఆది విష్ణువర్ధన్–బాలమణి కుమారుడు నవీన్‌కుమార్ కొత్తకోట మండలం కానాయపల్లి వద్ద ఉన్న మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ చదివేవాడు. ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి బయటికి వెళ్లారు. స్టడీఅవర్ ఉండటంతో వారంతా తిరిగి వచ్చారు. నవీన్ కుమార్ "మీరు వెళ్లండి.. నేను బహిర్భూమికి వెళ్లి వస్తాను" అని చెప్పడంతో నలుగురు స్నేహితులు తిరిగి కాలేజీకి వచ్చారు. రాత్రి అయినా నవీన్‌కుమార్ కళాశాలకు తిరిగి రాకపోవడంతో ప్రిన్సిపాల్ పరిసర ప్రాంతాల్లో వెతికించారు. కురుమూర్తి జాతరలో కూడా గాలిం చారు. అయినా ఆచూకీ తెలియలేదు. సోమవారం ఉదయం నవీన్ కుమార్ మృతదేహం కళాశాల సమీపంలో ఉన్న అమడబాకుల చెరువులో తేలింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. మృతదేహాన్ని వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే నవీన్ కుటుం బీకులు, బంధువులు, పలువురు నాయకులు ఆస్పత్రికి తరలివచ్చారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. కాలేజీ లెక్చరర్ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బీహార్‌లో నేడు తుది పోలింగ్

- 122 నియోజకవర్గాల్లో ఓటింగ్‌కు సర్వం సిద్ధం
- 1302 మంది అభ్యర్థులు...
- 3.7 కోట్ల మంది ఓటర్లు విధుల్లో 4 లక్షల మంది : ఎన్నికల సంఘం



బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

బీహార్ అసెంబ్లీ రెండో దశ ఎన్నికల సంగ్రామం తుది దశకు చేరుకుంది. నేడు (మంగళవారం) 20 జిల్లాల్లోని 122 నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగనుంది. 3 కోట్లా 70 లక్షల మంది ఓటర్ల కోసం ఈసీ 45,399 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో 40,073 పోలింగ్ బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఎన్నికల విధుల్లో 4లక్షల మంది సిబ్బంది పాల్గొంటున్నట్టు ఎన్నికల సంఘం వెల్లడించిం ది. మొత్తం 1,302 మంది అభ్యర్థుల భవిత వ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకుగానూ మెజారిటీ స్థానాల్లో జరుగుతున్న రెండో విడత పోల్‌పైనే అందరి దృష్టి నెలకొని ఉంది.

రెండో విడత పోలింగ్ జరగనున్న 122 అసెంబ్లీ స్థానాల్లో 101 జనరల్ సీట్లు, 19 ఎస్‌సీ రిజర్వుడ్ సీట్లు, 2 ఎస్‌టీ రిజర్వుడ్ సీట్లు ఉన్నాయి. ఈ స్థానాల్లో మొత్తం 1,761 నామినేషన్లు దాఖలవగా 1,372 నామినేషన్లే చెల్లుబాటయ్యాయి. వీరిలో 70 మంది అభ్యర్థులు నామినేషన్లను విత్‌డ్రా చేసుకు న్నారు. దీంతో ఎన్నికల బరిలో 1,302 మంది మిగిలారు. వీరిలో 1,165 మంది పురుషులు, 136 మంది మహిళలు, ఒకరు థర్డ్ జెండర్ అభ్యర్థి. మొత్తం అభ్యర్థుల్లో దాదాపు 10 శాతం మంది మహిళలు ఉన్నారు. వనితలకు ఆర్‌జేడీ 13, జన్ సురాజ్ 12, బీజేపీ 10, జేడీయూ 9, కాంగ్రెస్ 2 టికెట్లు ఇచ్చాయి.

బీజేపీ : 53, జేడీయూ : 44, ఆర్‌జేడీ : 71, కాంగ్రెస్ : 37, జన్ సురాజ్ : 120, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ): 7, సీపీఐ (ఎంఎల్–ఎల్): 6, సీపీఐ(ఎం) 4, ఎల్‌జేపీ (రామ్ విలాస్): 15, స్వతంత్రులు: 462, ఇతరులు : 487, స్వతంత్రులు, చిన్న పార్టీల అభ్యర్థులే ఎక్కువ తుది విడత పోలింగ్ జరిగే 122 అసెంబ్లీ స్థానాల్లో 462 మంది స్వతంత్ర అభ్యర్థులు, 487 మంది ఇతరులు (చిన్న పార్టీలు) పోటీ చేస్తున్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 11 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. బీహార్‌లోని ప్రధానమైన రాజకీయ పార్టీలు బీజేపీ, జేడీయూ, ఆర్‌జేడీ, కాంగ్రెస్, జన్ సురాజ్, వీఐపీ, సీపీఐ (ఎంఎల్–ఎల్), ఎల్‌జేపీ (రామ్ విలాస్) మాత్రమే. కానీ ఆసక్తికరంగా రెండోవిడత పోలింగ్ బరిలో ఏకంగా 109 రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టికెట్లు ఆశించి భంగపడిన నేతల్లో కొందరు చిన్న పార్టీల తరఫున ఎన్నికల బరిలోకి దూకారు. ఆ అవకాశం కూడా దొరకని వారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. అందుకే ఈ రెండు కేటగిరీలకు చెందిన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంది.

## జియోకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్...

### ఇంట్రా సర్కిల్ రోమింగ్‌కు ఒప్పందం

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

ప్రభుత్వ టెలికం కంపెనీ బీఎస్ఎన్ఎల్‌తో రిలయన్స్ జియో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా జియో కవరేజీ లేని మారు మూల, గ్రామీణ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను వినియోగించుకోనుంది. ఈ ఇంట్రా సర్కిల్ రోమింగ్‌ను ప్రస్తుతానికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వినియోగదారులకు జియో అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం జియో ఇంట్రా సర్కిల్ రోమింగ్ (ఐసీఆర్) రీచార్జి ప్లాన్లను ప్రవేశపెట్టింది. 28 రోజుల గడువుతో వస్తున్న ఈ ప్లాన్ల ధరలను రూ.396, రూ.196గా నిర్ణయించింది. ఈ ప్లాన్లు జియో సిగ్నల్ పూర్తిగా లేని సందర్భంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఎంచుకున్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. ఇతర ప్రాంతాల్లోనూ ఈ ఐసీఆర్ సేవలను అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సిగ్నల్ సమస్యకు పరిష్కారంగా ఈ ఏడాది జనవరిలో ట్రాయ్ ఇంట్రా సర్కిల్ రోమింగ్ సదుపాయాన్ని ప్రకటించింది. దీంతో జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ సొంత సెల్యులార్ టవర్ల పరిధిలో లేనప్పటికీ ఇతర టెలికం నెట్‌వర్క్‌లను వినియోగించుకోవడానికి వీలుంటుంది.

# అసెంబ్లీ స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్

**అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ**

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ నేతలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. సీజేఐగా తాను రిటైర్ అయినంత మాత్రానా... సుప్రీంకోర్టు బంద్ కాదని సీజేఐ బీఆర్ గవాయి పేర్కొన్నారు. వచ్చే సోమవారం ఈ పిటిషన్లపై విచారణ చేపడతామని స్పష్టం చేశారు. పార్టీ మారిన వారిపై అనర్హత వ్యవహారంలో ఈ ఏడాది జులై 31న సీజేఐ ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ కార్యాలయం అమలు చేయలేదని పేర్కొంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్, కల్వకుంట్ల సంజయ్, చింత ప్రభాకర్, తదితరులు సోమవారం సుప్రీంకోర్టులో రెండు పిటిషన్‌లు దాఖలు చేశారు. గత ఆదేశాలను అమలు చేయనందున సుప్రీంకోర్టునే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని రిట్ పిటిషన్, అలాగే ఆదేశాల అమలులో జాప్యంపై స్పీకర్ పై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని పిటిషన్లు దాఖలు చేశారు. గత ఆదేశాలను స్పీకర్ కార్యాలయం ఉద్దేశపూర్వకంగానే అమలు చేయలేదని రిట్ పిటిషన్‌లో పొందు పరిచినట్టు తెలిసింది. అలాగే ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విషయంలో కనీసం ఒక్క ప్రొసీడింగ్ కాలేదని,

మిగితా 4వ పేజీలో

## రాయదుర్గంలో గజం రూ.3.40 లక్షలు

### ఎకరం భూమిని వేలం వేసిన టీజీఐఐసీ

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని బొటిక్ మిక్సెడ్ యూజ్ ప్లాట్‌ను తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) వేలం వేసింది. సోమవారం జరిగిన వేలంలో చదరపు గజం రూ.3.40 లక్షలు ధర పలికినట్టు టీజీఐఐసీ తెలిపింది. సుమారు ఒక ఎకరం భూమిని వేలం వేశామని పేర్కొన్నారు. 2017లో చదరపు గజం రూ.88 వేలు ఉండగా, ఈ సారి రికార్డు స్థాయిలో రూ.3.40 లక్షల ధర పలికింది. ఈ సందర్భంగా టీజీఐఐసీ వీసీఎమ్‌డీ కే శశాంక్ మాట్లాడుతూ ప్రస్తుత వేలం ద్వారా హైదరాబాద్‌లో భూముల ధరలకు మరింత ఊపు వస్తుందని భావిస్తున్నామన్నారు. నగరంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న, అధిక రాబడినిచ్చే వ్యాపార కారిడార్‌లో ప్రధానమైన స్థలాలను దక్కించుకోవడానికి డెవలపర్లు వ్యూహాత్మకంగా ప్రీమియం చెల్లించి పెట్టుబడి పెడుతున్నారని తెలిపారు.

# హైదరాబాద్ స్కూళ్లలో గుడ్లు ఔట్..!



- **బకాయిలు చెల్లించకపోవడంతో సరఫరా నిలిపివేత**

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన మెనూ నుంచి కీలకమైన కోడి గుడ్లు మాయమయ్యాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం, మార్కెట్ ధరకు, ప్రభుత్వం చెల్లిస్తున్న ధరకు మధ్య భారీ తేడా ఉండటంతో గుడ్ల సరఫరా ఏజెన్సీ సేవలను నిలిపివేసింది. దీంతో విద్యార్థులు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు.

దసరా సెలవుల అనంతరం అక్టోబర్ మధ్య నెల నుండి గుడ్ల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. గుడ్ల సరఫరా నిలిపివేయడానికి ప్రధాన కారణం బకాయిల చెల్లింపులో జాప్యం. ఒక గుడ్డు మార్కెట్ ధర రూ. 6 వరకు ఉండగా, ప్రభుత్వం ఏజెన్సీకి కేవలం రూ. 2.50 మాత్రమే చెల్లిస్తుండటంతో నష్టం వస్తోందని ఏజెన్సీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇంతవరకు రావాల్సిన బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించకపోవడంతో, ఏజెన్సీ సరఫరాను నిలిపివేసింది. మధ్యాహ్న భోజనం షెడ్యూల్ ప్రకారం సోమ, బుధ, శనివారాల్లో గుడ్లు, మిగిలిన రోజులలో అరటిపండ్లు ప్రత్యామ్నాయంగా అందించాలి. అయితే, ప్రస్తుతం గుడ్లతో పాటు అరటిపండ్ల సరఫరాను కూడా నిలిపివేసినట్లు సమాచారం.

గుడ్లు వంటి పౌష్టికాహారాన్ని వడ్డించకపోవడం విద్యార్థుల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చార్మినార్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, ఇప్పటికే నాణ్యమైన ఆహారం కూడా అందించడం లేదని, ఇప్పుడు గుడ్లు కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే బకాయిలు చెల్లించి, గుడ్ల సరఫరాను పునరుద్ధరించి, విద్యార్థులకు పోషకాహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆటోను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం..

- **ఆటో బోల్తా.. ఒకరు మృతి.. నలుగురికి గాయాలు**

**బలగం టీవీ, బోయినిపల్లి**



మద్యం మత్తులో ఓ వ్యక్తి వేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడిన సంఘటనలో ఒకరు మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్ప గాయాలు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన మేడుగుల దేవయ్య అనే వ్యక్తి తన కూతురు ఆదివారం ఇందిరమ్మ ఇల్లుకు స్లాబ్ వేస్తున్నందున కొదురుపాకలో ఆటో ఎక్కి జగ్గారావుపల్లికి వెళ్తుతున్నాడు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి బోయినిపల్లి నుండి కొదురుపాక వైపు బైక్ పై వేగంగా వచ్చి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడి దేవయ్య కాలు తెగిపోయింది. 108 లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. విలాసాగర్ కు చెందిన ఆటో డ్రైవర్ సుంకపాక శ్రీనివాస్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న మరో ఇద్దరికి, బైక్ పైన వస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## హైదరాబాద్ నగరంలో బయటపడుతున్న ఏసీపీ అవినీతి నిర్వాకాలు..

**బలగం టీవీ, హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో ఇటీవల ఏర్పడిన సౌత్ జోన్‌లోని ఒక డివిజన్‌కు ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న ఒక అధికారి అవినీతి, అక్రమ వసూళ్లతో పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరు తెస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, తనకు సంబంధం లేని సివిల్ కేసుల్లో జోక్యం చేసుకుని, విచ్చలవిడిగా డబ్బులు దోచుకుంటున్నాడని తోటి అధికారులే ఫిర్యాదు చేస్తున్నారు. సదరు ఏసీపీ తన అవినీతి కార్యకలాపాల కోసం ఒక ప్రత్యేక అనుచరుడిని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ అనుచరుడి ద్వారానే బాధితుల వద్ద బేరసారాలు చేస్తూ, లక్షల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విధంగా యథేచ్ఛగా డబ్బులు దోచుకోవడంపై పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.



## దుండిగల్ మహిళ హత్య కేసులో సంచలన విషయాలు..

**బలగం టీవీ, మేడ్చల్**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో నివాసం ఉంటున్న స్వాతి (21) అనే వివాహిత హత్య కేసులో పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. ఈ హత్యకు ప్రధాన కారణం వివాహేతర సంబంధమే అని పోలీసులు నిర్ధారించారు. భర్తతో విభేదాల కారణంగా తన కొడుకుతో కలిసి దుండిగల్‌లో అద్దె ఇంట్లో ఉంటున్న స్వాతి, ఆ ఇంటి యజమాని అయిన కిషన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయంపై కిషన్ కుటుంబ సభ్యులతో స్వాతికి పలుమార్లు గొడవలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే, శనివారం ఉదయం నిందితుడైన రాజేష్ స్వాతి ఇంట్లోకి ప్రవేశించి, ఆమె కొడుకు కళ్ల ముందే స్వాతిని గొంతు కోసి దారుణంగా హతమార్చాడు. హత్య అనంతరం రాజేష్ పోలీసుల ముందు లొంగిపోయాడు.

నిందితుడు రాజేష్ పోలీసుల విచారణలో మాట్లాడుతూ, ఇంటి యజమాని కిషన్‌తో స్వాతి పెట్టుకున్న వివాహేతర సంబంధం కారణంగానే తాను హత్య చేసినట్లు అంగీకరించాడు. అంతేకాకుండా, తన కుటుంబంలో జరుగుతున్న గొడవలకు స్వాతి కారణమని తెలిపాడు. ఇంటి యజమాని కిషనే తన అల్లుడు రాజేష్‌తో హత్య చేయించినట్లు నిందితుడు తెలిపినట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసులు ఈ కేసుపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తా..!



- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**బలగం టీవీ, వరంగల్**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కీలక రాజకీయ ప్రకటనలు చేయడంతో పాటు స్థానిక సమస్యలపై పాలక, ప్రతిపక్షాలను విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన తర్వాత తాను ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించుకున్నానని, రాజకీయాలకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. పక్కాగా రాజకీయం చేస్తానని, ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని కవిత ప్రకటించారు. అయితే, ఇప్పుడే కాదని, చివరి ఏడాది మాత్రమే రాజకీయం చేస్తానని, మిగతా నాలుగేళ్లు అభివృద్ధి జరగాలన్నారు. కేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళ్తాను కానీ, రాజకీయంగా వెళ్లే పరిస్థితి ఇక లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్‌లో తనకు ఎలాంటి రాజకీయ సంబంధం లేదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌లో తనను ప్రోటోకాల్ పేరుతో నిజామాబాద్‌కే కట్టడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిని కాకపోయినా తన శక్తికి మించి సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. 20 ఏళ్లు బీఆర్ఎస్‌లో పనిచేసిన తనను అవమానకరంగా, కనీసం షోకాజ్ నోటీసు కూడా ఇవ్వకుండా బయటకు పంపించారని, తాను అవమానాన్ని తట్టుకోలేనని పేర్కొన్నారు. తాను అవినీతికి పాల్పడలేదని, ఒక టీచర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయించుకునే పరిస్థితి కూడా లేని తనకు ఇంక అవినీతి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బీసీలకు చట్ట సభల్లో అవకాశాలు రావాలన్నదే తన లక్ష్యమని, బీసీల విషయంలో తన కమిట్‌మెంట్ కొనసాగుతుందని తెలిపారు.

ఈ భవన నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ. 11 వందల కోట్ల నుంచి రూ. 17 వందల కోట్లకు పెంచారని, ఇది హరీష్ రావు బినామీ కంపెనీకి పనులు ఇవ్వడం వల్లే జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై విజిలెన్స్ విచారణ నివేదికను వెంటనే తెప్పించుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో వరదలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. స్మార్ట్ సిటీ పైసలు దుర్వినియోగం కావడం వల్లే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదని, ఫలితంగా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. స్మార్ట్ సిటీకి వచ్చిన రూ. 900 కోట్లలో రూ. 500 కోట్లు కేవలం భద్రకాళి చెరువు రిపేర్ పేరుతో ఖర్చు చేశారని, కొత్త ప్రభుత్వం కూడా మరో రూ. 300 కోట్లు అక్కడే పెట్టేందుకు సిద్ధమైందని విమర్శించారు. ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీకి ప్రభుత్వం పైసా ఇవ్వకపోవడంతో సూది, దూది కొనే పరిస్థితి కూడా లేదని, సౌకర్యాలు లేకపోయినా ఒకే బెడ్‌పై ఇద్దరు పేషెంట్లను చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇద్దరు మహిళా మంత్రులు ఉండి కూడా కేయూలో మహిళా హాస్టల్ లేకపోవడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. 1100 మంది విద్యార్థినులు బయట ఉండి చదువుకుంటున్నారని తెలిపారు. ఏటా 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, గత ప్రభుత్వం ఇచ్చిన 60 వేల ఉద్యోగాలనే తమ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జీవో 29, జీవో 46 ను రద్దు చేయాలని విద్యార్థులు కోరుతున్నారని తెలిపారు. రెండేళ్లలో వెల్ఫేర్ హాస్టల్స్‌లో 100 మంది విద్యార్థులు చనిపోయారని, దీనిపై ప్రభుత్వం ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు.

10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం పెట్టుకుంటే ఇప్పటివరకు 17 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని, ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. తుపాను పరిహారం రూ. 10 వేలు ప్రకటించినా ఇప్పటివరకు ఎవరికీ అందలేదని, పంట నష్టపోయిన ప్రతి ఎకరాను లెక్కగట్టి పరిహారం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు. ఎకరానికి 7 క్వింటాళ్లే కొంటామనడం, 12 శాతం తేమ శాతానికి మించవద్దనడం పత్తి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.

అసమానతలు లేని, అందరి తెలంగాణ కావాలన్నదే తన లక్ష్యమని, సామాజిక తెలంగాణ ద్వారానే ఇది సాధ్యమవుతుందని కవిత పేర్కొన్నారు. పాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయటం లేదని, ప్రభుత్వాన్ని అడిగే పనిని జాగృతి చేస్తుందని స్పష్టం చేశారు. ఐదు జిల్లాల పర్యటన తర్వాత యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఐదు జిల్లాల సమస్యలకు సంబంధించి మేము తీసుకున్న సమస్యల్లో ఎంత వరకు పరిష్కారమయ్యాన్నది నివేదిక బయట పెడతామని అన్నారు.

## టిప్పర్ ఢీకొట్టడంతో బాలుడు మృతి

**బలగం టీవీ, హైదరాబాద్**

నగరంలోని రాజేంద్రనగర్‌లో విషాదం చోటుచేసుకుంది. రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళుతున్న ఓ బాలుడిని టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటన మైలార్ దేవరపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ప్రమాద దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. సీసీటీవీ ఫుటేజీ ప్రకారయిబాలుడు, మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా, వెనక నుంచి వస్తున్న టిప్పర్ లారీ ఎడమ వైపునకు తిరిగింది. మలుపు తీసుకునే సమయంలో లారీ వెనుకభాగం బాలుడిని ఢీకొట్టింది. టిప్పర్ డ్రైవర్ వెంటనే వాహనాన్ని ఆపినప్పటికీ, అప్పటికే వెనుక టైరు బాలుడి మీదుగా వెళ్లడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డబ్బుల పంపిణీపై బీఆర్ఎస్ ఫిర్యాదు

**బలగం టీవీ, హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం బీఆర్కే భవన్‌లో సీఈవోను కలిసి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఆచరణ నియమావళిని ఉల్లంఘిస్తూ డబ్బులు పంపిణీ చేస్తోందని ఆరోపిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. సీఈవో సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసిన వారిలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ సోమ భరత్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కిశోర్ గౌడ్, అల్లీపురం వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి..



- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని,ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని అన్నారు.

జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని ,ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీపృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తం చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్..

**చెక్ రూపంలో కలెక్టర్లకు అందజేసిన బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, జగిత్యాల జిల్లాల నేతలు..**



**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ సోమవారం పరీక్ష ఫీజు చెల్లించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 12 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకోగా, కరీంనగర్ జిల్లాలో 4,363, సిరిసిల్ల జిల్లాలో 3948, సిద్దిపేట జిల్లాలో 1013, జగిత్యాల జిల్లాలో 1434, హన్మకొండ జిల్లాలో 690 మంది విద్యార్థులున్నారు. వీరందరి పక్షాన పరీక్ష ఫీజు మొత్తాన్ని బండి సంజయ్ చెల్లించారు. కేంద్ర మంత్రి తరపున కరీంనగర్ జిల్లాలో చదివే విద్యార్థులు పరీక్ష ఫీజు మొత్తాన్ని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి చెక్ రూపంలో అందజేశారు. అట్లాగే సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపీ ఆధ్వర్యంలో జిల్లా నేతలు గరీమా అగర్వాల్ ను కలిసి చెక్ అందజేశారు. సిద్దిపేట జిల్లా విద్యార్థుల పక్షాన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జగిత్యాల, హనుమకొండ జిల్లాల విద్యార్థుల పక్షాన ఆయా జిల్లాల బీజేపీ నేతలు ఆయా కలెక్టర్లను కూలిసి పరీక్ష ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో అందజేశారు . ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడం, వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష ఫీజు కూడా చెల్లించలేకపోతున్నారని తెలుసుకున్న బండి సంజయ్ ఈ మేరకు తన వేతనం నుండి ఆ మొత్తాన్ని చెల్లిస్తానని ఇటీవల ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు. అనుకున్నట్లుగా ఆ మొత్తాన్ని చెక్ రూపంలో అందజేశారు. అతి త్వరలోనే "మోదీ గిఫ్ట్" పేరుతో సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో 1 నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే బండి సంజయ్ ప్రకటించారు.

# రామగుండంలోని ఎన్టీపీసీ పంప్ హౌజ్‌లో కార్మికుడు మృతి

**బలగం టీవీ, రామగుండం**



రామగుండంలోని ఎన్టీపీసీ పంప్ హౌజ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు కాటం శ్రీనివాసులు (58) ఆదివారం రాత్రి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందాడు. తలపై బలమైన గాయాలు ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో హత్య చేసి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రామగుండం పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఇందిరానగర్‌కు చెందిన శ్రీనివాసులు, ఎన్టీపీసీకి చెందిన శ్రీరామ సత్యసాయి ఎంటర్ప్రైజెస్ కాంట్రాక్ట్ కింద పంప్ హౌజ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఉదయం 6 గంటలకు మొదటి షిఫ్ట్‌కు హాజరైన ఆయన, మధ్యాహ్న భోజన విరామంలో ఇంటికి వెళ్లి తిరిగి రెండో షిఫ్ట్‌కు వచ్చాడు. సాయంత్రం 4 గంటల సమయంలో భార్య రాజేశ్వరి టీ తీసుకువచ్చి వెళ్లిపోయింది. రాత్రి 9 గంటలకు భర్తకు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ఆఫ్ రావడంతో అనుమానం కలిగిన ఆమె కుమార్తెతో కలిసి పంప్ హౌజ్‌కు చేరుకుంది. అక్కడ భర్త కనిపించకపోవడంతో వెతికిన ఆమె, పంప్ హౌజ్ వెనుకభాగంలో తీవ్ర గాయాలతో పడి ఉన్న శ్రీనివాసుల మృతదేహాన్ని గుర్తించింది. సమాచారం మేరకు రామగుండం ఎస్‌హెచ్‌వో ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి..

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, సిరిసిల్ల**

సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సోమవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని అన్నారు . కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిశీలన**



అనంతరం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.



## తంగళ్లపల్లిలో బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్ అధికారులు

**బలగం టీవీ రాజన్న సిరిసిల్ల**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీలో జరగాల్సిన ఓ బాల్య వివాహాన్ని ఐసీడీఎస్ మరియు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సకాలంలో స్పందించి నిలిపివేశారు. పెళ్లి కూతురు మైనర్ అని ఫిర్యాదు అందడంతో అధికారులు ఈ చర్య తీసుకున్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఇనుకొండ లక్ష్మణ్, రాజేశ్వరి దంపతుల కుమారుడికి, వేములవాడలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ, చీర్లవంచ గ్రామానికి చెందిన మేకల రమేష్, సమ్మవ్వల కూతురుతో సోమవారం వివాహం జరగాల్సి ఉంది. వివాహం మరికొద్ది సేపట్లో జరగనుండగా, ఓ అజ్ఞాత వ్యక్తి పెళ్లికూతురు మైనర్ అని చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమై, వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్నారు. వివాహం జరగకుండా నిలిపివేస్తూ ఫంక్షన్ హాల్‌కు తాళం వేయించారు.





## కేరళ మోడల్ స్కూల్‌లో ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం


**బలగం, టీవీ ఇల్లంతకుంట**

ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా జిల్లా పరిషత్ పాఠశాల బయో సైన్స్ ఉపాధ్యాయుడు మహేష్ చంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజ్ఞాన ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, పరిశోధనా మనస్తత్వాన్ని పెంపొందించడం అని పేర్కొన్నారు. శాస్త్రం మన జీవితాన్ని మారుస్తూ సమాజ అభివృద్ధికి దారి చూపుతుందని, విద్యార్థులు కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేయడం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. అలాగే ఈ నెలలో జరగనున్న జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొనాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా సౌరశక్తి నమూనా, రైతుల పనులను సులభతరం చేసే పరికరాలు, పునరుత్పత్తి శక్తి వనరుల నమూనాలు, పర్యావరణ పరిరక్షణపై ఆవిష్కరణలు ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, బీజూ, ఘని, ఏబీన్, సుష్మ, దివ్య, రేణుక సిబ్బంది పాల్గొన్నారు.

## నేను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదు

● గౌతమ్ గంభీర్

బలగం టీవీ, హైదరాబాద్




టీ20ల్లో భారత జట్టుకు గట్టి బెంచ్ బలం ఉన్నప్పటికీ ఆస్ట్రేలియా పర్యటనలో వారిని వినియోగించకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. వరుస వైఫల్యాలను ఎదుర్కొన్నప్పటికీ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, పేసర్ హర్షిత్ రాణాకు వరుస అవకాశాలు ఇవ్వడం అభిమానులు, విశ్లేషకుల్లో ఆగ్రహం రేపింది. కోచ్ గౌతమ్ గంభీర్ కొంతమందిని ఉద్దేశపూర్వకంగానే పక్కనబెడుతున్నారని, 'మ్యాచ్ విన్నర్స్‌పై కుట్ర' పన్నుతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ విమర్శలన్నింటిపై కోచ్ గంభీర్ స్పందించాడు. ఆస్ట్రేలియా పర్యటన ముగిసిన తర్వాత నోరు విప్పిన అతను.. తాను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదని స్పష్టం చేశాడు.

రాహుల్ ద్రవిడ్‌కు వారసుడిగా కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత గంభీర్ తీసుకున్న నిర్ణయాలు ఎప్పుడూ చర్చకు దారితీశాయి. ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టు ఎంపికలో కొందరిపై వివక్ష చూపించారనే ఆరోపణలను ఆయన తిరస్కరించాడు. "జట్టులో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతిభావంతులే. 15-16 మందిలో 11 మందినే ఎంపిక చేయడం చాలా కష్టమైన పని. నాణ్యమైన ఆటగాళ్లతో మా బెంచ్ బలం బలంగా ఉంది. అందరూ ఆడటానికి అర్హులే. కానీ మ్యాచ్ కోసం పదకొండు మందినే తీసుకోవాల్సి ఉంటుంది. ఆ రోజు బెస్ట్ కాంబినేషన్ ఏది అనిపిస్తే అదే జట్టును పంపాలి. ఇదే మా లక్ష్యం," అని గంభీర్ వివరించాడు.

ఎంపిక కాని ఆటగాళ్లకు కారణాలు చెప్పడం ఎప్పుడూ కష్టమేనని చెప్పిన గంభీర్, "కొన్నిసార్లు చాలా సేపు మాట్లాడాల్సి వస్తుంది. నేరుగా, నిజాయతీగా చెప్పడం కోచ్‌గానూ, ఆటగాడిగానూ కష్టమే. కానీ నిజం చెప్పడం వల్లే సమస్యలు రాకుండా ఉంటాయి. నేను అదే చేస్తున్నా," అని అన్నాడు. తనపై వస్తున్న విమర్శలను పెద్దగా పట్టించుకోనని గంభీర్ స్పష్టం చేశాడు. "మా సహాయక సిబ్బంది అద్భుతంగా పని చేస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం స్నేహపూర్వకంగా, పారదర్శకంగా ఉంది. నేను ఎప్పుడూ అలాంటి వాతావరణాన్నే కోరుకుంటా," అని గంభీర్ చెప్పాడు.

## నేడే జూబ్లీహిల్స్ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ నేడు జరగనుంది. అందుకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. గత 25 రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం ఆదివారం సాయంత్రంతో ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఈవీఏంలను తీసుకుని ఎన్నికల సిబ్బంది సోమవారం సాయంత్రం పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వీ. కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఉప ఎన్నికలో నువ్వానేనా అనే తీరులో పోటీ నెలకొని ఉండడంతో జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖ మరింత అప్రమత్తమైంది. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలతో నిఘానుంచారు. డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేయనున్నారు.. పోలింగ్ ఏజెంట్‌కు, సిబ్బందికి ప్రత్యేక పాస్‌ను కేటాయించారు. పోలింగ్ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని వైన్స్, పబ్బులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వం, ప్రయివేటు స్కూళ్లకు, కాలేజీలకు, కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

పోలింగ్ సందర్భంగా ఎలాంటి అంవాఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు 2060 మంది ఎన్నికల సిబ్బందితోపాటు 2000మంది పోలీస్ సిబ్బందితో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే 144ఆంక్షలను విధించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో 139 సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. నేడు పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాన్ని వెల్లడిస్తారు.

అర్హత కలిగిన వారు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, ముందుకొచ్చి ఓటెయ్యాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వీ. కర్ణన్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. పోలింగ్ ను డ్రోన్ల ద్వారా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ సారి 4 బ్యాలెట్ యూనిట్లు వాడుతున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల దగ్గర సీసీ కెమెరాలు అమర్చామని చెప్పారు. వృద్ధులు, మహిళల కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ స్టేషన్స్ దగ్గర 1950 నెంబర్‌గల హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామన్నారు.

## నటుడు అభినయ్ కింగర్ కన్నుమూత

బలగం టీవీ, హైదరాబాద్

తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్రమైన విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు అభినయ్ కింగర్ ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొన్నేళ్లుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతున్న సమయంలో ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి వార్తతో కోలీవుడ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

'అరుముగ్', 'ఆరోహణం', 'సక్సెస్' వంటి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అభినయ్, చివరిసారిగా 'లిలివల్లవనుక్కు పుల్లుం ఆయుధంలిలి' చిత్రంలో కనిపించారు. అనంతరం అనారోగ్యం బాధలు ఎక్కువ కావడంతో నటన నుంచి పూర్తిగా దూరమై చికిత్స తీసుకుంటున్నారు. ఇదిలా ఉంటే, మూడు నెలల క్రితం అభినయ్ విడుదల చేసిన వీడియో ఇప్పుడు మరింత హృదయవిదారకంగా మారింది. వైద్యులు తాను లిలికేవలం ఏడాదిన్నర మాత్రమే జీవిస్తానులిలి అని చెప్పినట్లు తనే వెల్లడించిన ఆ వీడియో అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆ వ్యాఖ్యల తర్వాత కొద్ది నెలల్లోనే ఆయన మరణించడం అభిమానులను కలచివేస్తోంది. అభినయ్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, సహనటులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## భర్త మహాశయులకు విజ్ఞప్తి టైటిల్ గ్లింప్స్

బలగం టీవీ, హైదరాబాద్





రవితేజ హీరోగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతున్న 76 చిత్రానికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తిలిలి' అనే టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మేకర్స్ టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసి సినిమాపై ఆసక్తిని పెంచారు. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు.

విడుదల చేసిన గ్లింప్స్‌లో పంతులు గళంలో "భక్త మహాశయులకు విజ్ఞప్తి ఇవాళ 10:30 గంటలకు స్వామి వారి కళ్యాణం " అంటూ వినిపించే వాయిస్ ఓవర్‌తో వీడియో ప్రారంభమవుతుంది. వెంటనే రవితేజ వాయిస్ వచ్చి "ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది విన్నవారమే. ఇది నాకు ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు అడిగిన రెండు ప్రశ్నలకు సమాధానం కోసం గూగుల్, ఏఐ, జెమినీ, చాట్‌జీపీటీ అన్నింటినీ అడిగాను అవి పెళ్లి కాలేదేమో మరీ అయోమయానికి గురిచేశాయి" అంటూ చెప్పే డైలాగ్ చిత్రంపై మరింత క్యూరియాసిటీ పెంచుతోంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం లిలి2026 సంక్రాంతి సందర్భంగా విడుదల కానుందిలిలి. పక్కా ఫ్యామిలీ టచ్‌తో, హాస్యం-భావోద్వేగాల మేళవింపుతో సాగనున్న కథగా గ్లింప్స్ సూచిస్తోంది.

## రాజమౌళి-మహేశ్ 'గ్లోబ్ ట్రాటర్' సాంగ్ విడుదల

### నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్

బలగం టీవీ, హైదరాబాద్




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ఎస్ఎస్ఎంబీ29 నుంచి 'గ్లోబ్ ట్రాటర్' సాంగ్‌ను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో నవంబర్ 15న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేక ఈవెంట్ నిర్వహించనున్నట్టు రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. "మీ అందరి కోసం ఒక చిన్న విషయాన్ని వదులుతున్నా నవంబర్ 15న 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌లో కలుద్దాం" అంటూ రాజమౌళి చేసిన పోస్ట్ సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. అదేవిధంగా శ్రుతి హాసన్ పాడిన ఓ పాటను షేర్ చేస్తూ, ఈ ఈవెంట్‌లో లిలి'మును పెన్నడూ చూడని'లిలి ముఖ్య అంశాన్ని రివీల్ చేయనున్నట్టు వెల్లడించారు. దీంతో ఫస్ట్ లుక్ లేదా గ్లింప్స్ వచ్చే అవకాశాలపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఈ చిత్రాన్ని పాన్-వరల్డ్ స్థాయిలో లిలిశ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్‌లిలి బ్యానర్లపై కేఎల్ నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ నిర్మిస్తున్నారు. మహేశ్ బాబు సరసన లిలిగ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రాలిలి హీరోయిన్‌గా నటించనుండగా, మలయాళ స్టార్ లిలిపృథ్వీరాజ్ సుకుమారన్‌లిలి 'కుంభ' పేరుతో కీలక ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. రాజమౌళి సక్సెస్ ఫార్ములాలో తప్పనిసరి భాగస్వామిగా ఉన్న ఆస్కార్ విజేత లిలిఎంఎం కీరవాణిలిలి సంగీతం అందిస్తున్నారు. ఇక టైటిల్ సాంగ్‌పై కూడా మేకర్స్ కీలక వివరాలు వెల్లడించారు. 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో రానున్న ఈ పాటను కీరవాణి స్వరపరచగా, శ్రుతి హాసన్, కాల భైరవ ఆలపించారు. చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించిన ఈ పాటను టీ-సిరీస్ మ్యూజిక్ లేబుల్ విడుదల చేయనుంది. నవంబర్ 15 ఈవెంట్‌లో ఈ పాటపై మరిన్ని అప్డేట్లు రావొచ్చని తెలుస్తోంది. 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌పై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. అభిమానులు, సినీ పరిశ్రమ మొత్తం ఈ ప్రత్యేక కార్యక్రమం కోసం అతృతగా ఎదురు చూస్తోంది.

## అందెశ్రీ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

వల్ల కాలేదు.జీవితంలో కనీసం నాన్ వెజ్ ,మద్యం, ముట్టక క్రమశిక్షణ కలిగిన జీవితంలో నిత్యం వాకింగ్‌తో పాటుగా యోగా చేసే అందెశ్రీ ఇలా చనిపోవడంతో కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. అందెశ్రీకి భార్య మల్లమ్మతో పాటుగా ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వెన్నెల వివాహం జరిగింది. ఇక రెండో కుమార్తె వేకువ, మూడో కుమార్తె వాఖ్య, కుమారుడు దత్తులు ఉన్నారు.

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే కష్టాలు చూసి పెరిగారు. గొర్రెల కాపరిగా జీవన ప్రయాణాన్ని ప్రారంభించిన అందెశ్రీ తరువాత భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల విద్య లేకుండానే ఆయన కవితా రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించడం ఆయన ప్రతిభకు నిదర్శకం. 'మాయమైపోతున్నడమ్మా' గేయం ఆయనకు అపార ఖ్యాతిని తెచ్చిపెట్టింది. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ ప్రత్యేక పాత్ర పోషించారు.

కాకతీయ విశ్వవిద్యాలయం అందెశ్రీకి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆయన రచించిన 'జయ జయ హే తెలంగాణ' గీతాన్ని తెలంగాణ రాష్ట్రగీతంగా గుర్తించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆయనకు రూ. 1 కోటి పురస్కారం అందించింది.2006లో గంగ సినిమాకు రాసిన పాటలతో ఆయన నంది అవార్డు అందుకున్నారు.2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కష్ణమాచార్య సాహితీ పురస్కారం ఆయన అందుకున్నారుక. అలాగే లోక్‌నాయక్ పురస్కారం కూడా ఆయనకు దక్కింది.

## అసెంబ్లీ స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

100 రోజులు గడిచిన వారిపై చర్యలు తీసుకోకపోవడం గత తీర్పు వ్యతిరేకమని, అందువల్ల స్పీకర్‌పై ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రెండు పిటిషన్ల గురించి బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాది మోహిత్ రావు సీజేఐ ధర్మాసనం ముందు మెన్షన్ చేశారు. ఈ పిటిషన్లపై అత్యవసర విచారణ జరపాల్సిన అవసరం ఉందని అభ్యర్థించారు. 'స్పీకర్ ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆ పది మంది ఇప్పటికీ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. ఏ ఎమ్మెల్యే విచారణను కొనసాగించాలని చూసినా స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చని గత ఆదేశాల్లో స్పష్టంగా ఉంది. అయితే.... కీలకమైన దానం నాగేందర్, కడియం శ్రీహరిల విషయంలో స్పీకర్ కనీసం స్పందించలేదు. మిగిలినవి ఇంకా విచారణ దశలోనే ఉన్నాయి.' అని మోహిత్ రావు కోర్టుకు నివేదించారు. అలాగే... 'ఈ నెల 24న సీజేఐగా మీరు రిటైర్డ్ అవుతున్నందున. అప్పటి వరకు ఈ పిటిషన్లు బెంచ్ ముందు విచారణకు రాకుండా లాగాలని చూస్తున్నారు' అని అన్నారు. దీనిపై స్పందించిన సీజేఐ...'అత్యవసర విచారణకు నిరాకరిస్తున్నాం. వచ్చే వారం ఈ రెండు పిటిషన్లపై విచారణ చేపడతాం. ఒకవేళ నేను సీజేఐగా రిటైర్డ్ అయినా... నవంబర్ 24 తరువాత సుప్రీంకోర్టు బంద్ (మూసీ వేయబడదుగా) కాదుగా' అని వ్యాఖ్యానించారు. కాగా... పార్టీ ఫిరాయింపుల అంశంలో రెండు నెలలు (ఎనిమిది వారాల) గడువు కావాలని గత నెల స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టులో మిస్ లీనియస్ అప్లికేషన్ (ఎంఏ) దాఖలు చేసింది. ఈ అప్లికేషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ఈనెల 14న విచారణ జాబితాలో చేర్చారు. దీంతో ఆరోజు ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన ఈ రెండు పిటిషన్లపై విచారణ జరిగే ఆస్కారం ఉందని తెలిసింది.